డీసీసీ బ్యాంకు టర్నోవర్ రూ.2200 కోట్లు

మహాజన సభలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

మహాజన సభలో మాట్లాడుతున్న రవీందర్‌రావు

సుబేదారి, జూన్ 24 : జిల్లా సహకార బ్యాంకు ఆర్థిక పురోగతిలో ముందుకు సాగుతుందని బ్యాంకు చైర్మన్, తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకు (టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మహాజన సభ మంగళవారం నక్కలగుట్టలోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడ్డారు. ఐదేళ్ల క్రితం బ్యాంకు టర్నోవర్ రూ.250 కోట్లు ఉండేదని, ప్రస్తుతం రూ.2200 కోట్లకు చేరుకోవడం ఆనందం ఉందన్నారు. పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకూ పంట రుణాలు ఇస్తున్నామని, ప్రాథమిక సహకార సంఘాల ద్వారా విత్తనాలు, ఎరువులు, దాన్యం కొనుగోలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కమర్షియల్ బ్యాంకులకు దీటుగా గోల్డ్ లోన్లు, రైతుల పిల్లల ఉన్నత చదువుల కోసం విద్యా రుణాలు, చిరు వ్యాపారులు, మహిళా సంఘాలు, వ్యాపారస్తులు, గృహ నిర్మాణాలకు తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తున్నామని చెప్పారు. సేవా రంగంలో వరంగల్ డీసీసీ బ్యాంకు ఐదేళ్ల క్రితం 9వ స్థానంలో ఉండేదని, ఇప్పుడు రూ.17కోట్ల లాభాలతో 3వ స్థానంలోకి తీసుకొచ్చామని గుర్తు చేశారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈవో వజీర్‌సుల్తాన్, పాల కమండలి సభ్యులు హరిప్రసాద్, చెట్టుపల్లి మురళీధర్, జగన్‌మోహన్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, దొంగల రమేశ్, పోలెపాక శ్రీనివాస్, నర్సింగరావు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు ప్రతాప్ మృతి

కాజీపేట, జూన్ 24: ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాష్ట్ర మాజీ సభ్యుడు రాజారపు ప్రతాప్ అనారోగ్యంతో కాజీపేట పట్టణం ఫాతిమానగర్‌లోని స్వగృహంలో సోమవారం మృతి చెందారు. వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, ఫాదర్లు, బ్రదర్లు, మత కన్యలు, క్రైస్తవులు, దళిత సంఘాలు, కార్మిక వర్గాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన పార్థివదేహాన్ని ఊరేగింపుగా సమీపంలోని కేథడ్రల్ చర్చి ఆవరణలోకి తీసుకెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

సంతాపం ప్రకటించిన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్..

న్యూశాయంపేట/వరంగల్ : ప్రజా సమస్యలపై నిత్యం పోరాడిన ప్రముఖ దళిత నాయకుడు రాజారపు ప్రతాప్ మృతి బాధకరమని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ అన్నారు. ప్రతాప్ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దత్తురెడ్డి హత్యానుమరణం దిగ్భ్రాంతికి గురిచేసిందని మేయర్ గుండు సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు.

నివాళులర్పించిన రాజయ్య, మధుసుదన్‌చారి..

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య

ధర్మసాగర్ : ఫాతిమానగర్‌లో ప్రతాప్ మృతదేహంపై పూలమాల వేసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానూభూతి వ్యక్తం చేశారు. అనంతరం మండలంలోని కరుణాపురంలో ప్రతాప్ దహన సంస్కారాలు నిర్వహించారు.

జర్నలిస్టు దత్తురెడ్డికి నివాళి

ప్రెస్ క్లబ్‌లో దత్తురెడ్డికి నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

సుబేదారి/నయీంనగర్, జూన్ 24 : ఈనాడు దినపత్రిక రిపోర్టర్ దత్తురెడ్డి సోమవారం రాత్రి గుండెపోటుతో చనిపోయారు. టీయూడబ్ల్యుజే (హెచ్143) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టులు దత్తురెడ్డికి నివాళులర్పించారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షం రాజ్‌కుమార్, సీనియర్ జర్నలిస్టులు మెండు రవీందర్, ప్రసాద్, రజాక్, ఫొటో-వీడియో జర్నలిస్టులు దాసరి శ్రీనివాస్, గొట్టె వెంకన్న, గోకారపు శ్యాం, సంపెట సుధాకర్, గొట్టె వెంకన్న, ఆదర్శ్, సాల్మన్, రంజిత్, కిశోర్, రమేశ్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

- ఎరువుల విక్రయాలు సాఫీగా జరగాలి
- కలెక్టర్ స్నేహా శబరీష్
- ముల్కనూరులో ఎరువుల గోదాం పరిశీలన

ఎరువుల గోదాంలో రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ స్నేహా శబరీష్

భీమదేవరపల్లి, జూన్ 24 : ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముల్కనూరు ఎరువుల గోదాంను మంగళవారం కలెక్టర్ స్నేహా శబరీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలోని ఎరువులు, యూరియా బస్తాలను పరిశీలించారు. ఎరువులకు సంబంధించిన క్రయవిక్రయాల రికార్డులను తనిఖీ చేశారు. ఈ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువుల విక్రయాలు సాఫీగా జరగాలని సూచించారు. ముల్కనూరు రైతు వేదికలో రైతుబంధు సాయంపై సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ను ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం అధ్యక్షుడు అల్లిరెడ్డి ప్రవీణ్ రెడ్డితో కలిసి వీక్షించారు. అనంతరం వరంగల్ పీవీ విజ్ఞానకేంద్రం పనులను పరిశీలించి, కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి రవీందర్‌సింగ్, తహసీల్దార్ రాజేశ్, ఎంపీడీవో వీరేశం పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ..

నయీంనగర్ : జూలై 1వ తేదీ నుంచి విద్యార్థుల కోసం పర్యావరణ క్విజ్ పోటీకి పేర్ల నమోదు ప్రారంభం కానున్నందున జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు ఈ పోటీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జూలై 1 నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, క్విజ్ ఫలితాలను ఆగస్టు 30న ప్రకటిస్తారని తెలిపారు. ఎకోమిత్రమ్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, హిందీ, ఇంగ్లిష్, మరిన్ని భాషల్లో క్విజ్ ఉంటుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు లేదని మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న సెల్ఫీ అప్లోడ్ చేయాలన్నారు. పోటీ ఐదు విభాగాల్లో నిర్వహిస్తారని 1వ తరగతి నుంచి 5వ తరగతి, 6 నుంచి 8వ తరగతి, 9 నుంచి 12వ తరగతి, డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు.. అలాగే ఇతరులు, సామాన్య పౌరులూ పాల్గొనవచ్చని తెలిపారు. పోటీలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ఈ సర్టిఫికెట్ లభిస్తుందని, విద్యా సంస్థలకూ ప్రత్యేక గుర్తింపు ఇస్తారని, వివరాలకు: https:// ecomitram.app/nsp చూడాలన్నారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్..

ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సీఎస్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆన్‌లైన్ ద్వారా మంత్రి కొండా సురేఖ హాజరై మాట్లాడుతూ.. అవెన్యూ ప్లాంటేషన్‌లో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీసీలో కలెక్టర్ స్నేహా శబరీష్ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ అభివృద్ధి, కుడా, వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఇతర శాఖల సమన్వయంతో జిల్లాలో 23లక్షల ప్లాంటేషన్ లక్ష్యమని, మంత్రుల జిల్లా పర్యటన సందర్భంగా ప్లాంటేషన్‌కు స్థలాలను గుర్తించామన్నారు. ఈ సీజన్‌లో ఎరువుల డిమాండ్ 6వేల మెట్రిక్ టన్నులుగా ఉందన్నారు. గ్రేటర్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీఆర్డీవో మేన శ్రీను, ఆర్డీవో రమేశ్ రాథోడ్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్‌సింగ్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు విక్రయిస్తే సమాచారం అందించాలి

సుబేదారి,జూన్24: ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తే వెంటనే 8712584473 ఫోన్ నంబర్‌కు సమాచారం అందించాలని వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ ప్రజలను కోరారు. మాదవ ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల పోస్టర్‌ను సీపీ మంగళవారం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడారు వరంగల్ పోలీసు కమిషనరేట్‌ను డ్రగ్స్ రహితగా మార్చాడానికి అందరం కృషి చేద్దామని అన్నారు. మత్తు పదార్థాలను సేవించడం వలనే జరిగే అనార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సీపీ పోలీసు అదికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో అదనపు డీసీపీ రవి,ఏసీపీ డేవిడ్‌రాజు,ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కల్వర్టు పనులు వేగంగా పూర్తి చేయాలి

మేయర్ గుండు సుధారాణి

వరంగల్, జూన్ 24 : నగరంలోని సుశీల్ గార్డెన్ సమీపంలో నిర్మిస్తున్న కల్వర్టు పనులను వేగంగా పూర్తి చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం కల్వర్టు, డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంతో పనులను వేగవంతం చేయాలన్నారు. వరద నీరు సాఫీగా వెళ్లేందుకు కల్వర్టు, డ్రైనేజీ దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్‌వో రాజేశ్ పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డీపీఆర్ సిద్ధం చేయాలి..

గ్రేటర్ కార్పొరేషన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు త్వరగా డీపీఆర్ సిద్ధం చేయాలని మేయర్ అన్నారు. కార్పొరేషన్‌లో కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి ఆమె బిల్డ్‌కాన్ కన్సల్టెన్సీ ప్రతినిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ల ఏర్పాటుకు రూపొందిస్తున్న డీపీఆర్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు.

రుద్రేశ్వరాలయ హుండీ ఆదాయం రూ. 15లక్షలు

నయీంనగర్, జూన్ 24 : చారిత్రాత్మక రుద్రేశ్వర స్వామి వారి వేయి స్తంభాల ఆలయంలో ఆలయ నాట్య మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం దేవాలయంలో ఏర్పరిచిన హుండీలను లెక్కించగా హుండీల ద్వారా 7,47,722 సేవా టికెట్ల రుసుముల ద్వారా 7,92,000 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి డి అనిల్ కుమార్ తెలిపారు. గణనీయంగా భక్తుల భక్తి భావంతో దేవాలయాన్ని సందర్శించి వారు సమర్పించిన కానుకలతో ఈరోజు అంత ఆదాయం రావడం జరిగిందని, సరస్వతి పుష్కరాల సందర్భంగా వేలాదిమంది భక్తులు ఇతర రాష్ట్రాల నుండి పొరుగు జిల్లాల నుండి దేవాలయాన్ని సందర్శించడం ఆధ్యాత్మికతతో ఆరాధనలు నిర్వర్తించుకోవడం వలన దేవాలయానికి ఆదాయం వస్తుందని తెలిపారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు హుండీ లెక్కింపు జరిగిందని, మొత్తంగా 15,39,722 ఇటీ ఆదాయాన్ని హనుమకొండలోని సెంట్రల్ బ్యాంకులో జమ చేశారని తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, సిబ్బంది మధుకర్, రజిత, రామకృష్ణ పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

హసన్‌పర్తి, జూన్ 24 : పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. సీఐ చేరాలు కథనం ప్రకారం.. మండలంలోని ఎల్లాపూర్‌కు చెందిన బాషబోయిన యాదగిరి (45) కాలుకు రెండేండ్ల క్రితం గాయమైంది. దీంతో వైద్యులు కాలి వేళ్లను తొలగించాలని చెప్పారు. ఈ క్రమంలో మానసికంగా కుంగిపోయి జీవితంపై విరక్తి చెంది సోమవారం బావుపేట క్రాస్ రోడ్డులోని ఆర్బిట్ స్కూల్ వెనకాల పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

జూనియర్ అసిస్టెంట్లకు ఉద్యోగోన్నతి

వరంగల్, జూన్ 24 : బల్దియాలోని ఆరుగురు జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్లుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఆర్డీఎంఏ షాహిద్ మసూద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగోన్నతి పొందిన ఆరుగురిలో ముగ్గురిని వివిధ మున్సిపాలిటీలకు బదిలీ చేయగా, మరో ముగ్గురు గ్రేటర్ కార్పొరేషన్‌లోనే కొనసాగనున్నారు. సంధ్య, అశోక్ కుమార్, చార్లెస్‌కు సీనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి కల్పించి గ్రేటర్‌లో పోస్టింగ్ ఇచ్చారు. సుస్మిత (నర్సంపేట మున్సిపాలిటీ), సర్జన్‌రాజ్, అనిల్ కుమార్‌ను మహబూబాబాద్ మున్సిపాలిటీకి బదిలీ చేశారు.

భారీగా గుట్కాలు, పొగాకు ఉత్పత్తుల పట్టివేత

ప్రశాంత్‌నగర్‌లో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పట్టుకున్న గుట్కా, పొగాకు ఉత్పత్తులు

కాజీపేట, జూన్ 24 : కాజీపేటలో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి అక్రమంగా నిల్వ ఉంచిన గుట్కా, పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకొని ఓ వ్యక్తిని అరెస్ట్ చేసిన ఘటన మంగళవారం జరిగింది. టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేట మండలం తరాలపల్లికి చెందిన కేసోజు రోహిత్ పట్టణంలోని ప్రశాంత్ నగర్‌లో నివాసముంటూ గుట్కా, పొగాకు వస్తువులు విక్రయిస్తున్నట్లు విశ్వనీయ సమాచారం వచ్చింది. దీంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి రోహిత్ నుంచి దాదాపు రూ.లక్షకు పైగా విలువైన గుట్కా, పొగాకు ఉత్పత్తులను పట్టుకున్నట్లు చెప్పారు. నిందితుడిని కాజీపేట పోలీస్ స్టేషన్‌లో అప్పగించామని తెలిపారు.

పల్లాను పరామర్శిస్తున్న కార్పొరేటర్లు దివ్యారాణిరాజునాయక్, రాధికారెడ్డి

పల్లాను పరామర్శించిన కార్పొరేటర్లు

మడికొండ, జూన్ 24 : ఇటీవల కాలికి శస్త్ర చేయించుకొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గ్రేటర్ 64 డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికారెడ్డి, 65 డివిజన్ కార్పొరేటర్ గుగులోత్ దివ్యారాణిరాజునాయక్ మంగళవారం హైదరాబాద్‌లోని పల్లా నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకుడు రంజిత్ ఉన్నారు.

విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం.. ప్రైవేటు స్కూల్లో స్టేషనరీ వ్యాపారం

ప్రైవేట్ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టేషనరీ షాప్

ఐనవోలు, జూన్ 24 : ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, టై, బెల్ట్ విక్రయించొద్దని ప్రభుత్వం జీవో విడుదల చేసినా మండలంలోని ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు స్టేషనరీ షాపులు పెట్టి వ్యాపారం చేస్తున్నాయి. బుక్స్, టై, బెల్టులు తప్పనిసరిగా తమ పాఠశాలల్లోనే కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులకు చెబుతున్నారు. వేరే చోట కొనుగోలు చేస్తే అదిలేదు.. ఇది లేదు అంటూ తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ స్టేషనరీ వ్యాపారం విద్యా శాఖ మండల అధికారుల సహకారంతో మూడు పువ్వులు, ఆరు కాయాలుగా కొనసాగుతున్నది. స్టేషనరీ వ్యాపారంపై విద్యాశాఖ జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

శాకంబరీ ఉత్సవాలకు రావాలని మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

వరంగల్, జూన్ 24 : భద్రకాళీ ఆలయంలో ఈ నెల 26వ తేదీ నుంచి జరుగనున్న శాకంబరీ నవరాత్రి ఉత్సవాలకు రావాలని మంత్రి కొండా సురేఖకు మంగళవారం ఈవో శేషుభారతి, ధర్మకర్తలు అనంతుల శ్రీనివాసరావు, జారతి వెంకటేశ్వర్లు, తోగరు క్రాంతి, ఎక్స్ అఫీషియో సభ్యుడు పార్శంది నర్సింహమూర్తి అర్చకుడు సత్యం హైదరాబాద్‌లో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. అత్యంత వైభవంగా నిర్వహించే భద్రకాళీ శాకాంబరీ ఉత్సవాలకు హాజరుకావాలని కోరారు.

కాజీపేట మీదుగా ఉత్తర భారతానికి స్పెషల్ రైళ్లు

కాజీపేట, జూన్ 24 : ఉత్తర భారతదేశానికి కాజీపేట మీదుగా పలు రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. సుబేదార్‌గంజ్ - చర్లపల్లి - సుబేదార్‌గంజ్ రైల్వే స్టేషన్ మధ్య, మరో రైలు యశ్వంతపూర్-యోగ్‌నాగరి రిషికేశ్ - యశ్వంతపూర్ మధ్య నడుపుతున్నట్లు చెప్పారు. సుబేదార్‌గంజ్ నుంచి 04121 నంబర్‌తో ప్రత్యేక రైలు ఈ నెల 26 నుంచి జూలై 31వ తేదీ వరకు ప్రతి గురువారం మధ్యాహ్నం 3.50 గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 8 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. అదే రైలు చర్లపల్లిలో 04122 నంబర్‌తో ఈ నెల 28 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు ప్రతి శనివారం తెల్లవారుజామున 4.30 గంటలకు బయలుదేరి సుబేదార్‌గంజ్‌కు ఆదివారం ఉదయం 10 గంటలకు చేరుకుంటుందన్నారు. ఈ స్పెషల్ రైలు రాకపోకల్లో ఫేతేపూర్, గోవింద పూరి, పోఖర్యాన్, ఓరల్, వీరంగాన లక్ష్మీభాయి, బీన, రాణి కమలాపాటి, ఇటార్సీ, జుబ్బాల్‌పూర్, నాగపూర్, బల్లార్షా, సిర్‌పూర్ కాగజ్ నగర్, మంచిర్యాల్, పెద్దపల్లి, కాజీపేట రైల్వే స్టేషనల్లో ఆగుతుందన్నారు. ఈ రైలులో ఏసీ త్రీ టైర్, స్లీపర్, సెకండ్ క్లాస్ బోగీలు ఉంటాయని వివరించారు. అదే విధంగా 06597 నంబర్‌తో మరో ప్రత్యేక రైలు ఈ నెల 26, జూలై 3వ తేదీన ఉదయం 7 గంటలకు యశ్వంతాపూర్‌లో బయలుదేరి శనివారం ఉదయం 10.20 గంటలకు యోగ్ నగరీ రుషికేశ్ రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 06598 నంబర్‌తో ఈ నెల 28, జూలై 5వ తేదీన సాయంత్రం 17.55 గంటలకు బయలుదేరి సోమవారం రాత్రి 19.45 గంటలకు యశ్వంతపూర్‌కు చేరుకుంటుందన్నారు. ఈ స్పెషల్ రైలు రాకపోకలలో ఎలహంక జంక్షన్, హిందూపూర్, ధర్మవరం, అనంతపూర్, కర్నూల్ సిటీ, కాచిగూడ, కాజీపేట, బల్లార్షా, నాగపూర్, భోపాల్, బీన జంక్షన్, బీజీఎల్, ఝాన్సీ, గ్వాలియర్, ఆఱ్ఱ కాట్, మథుర, హజరత్ నిజాముద్దీన్, గజియాబాద్, మీరుట్ సీటీ, ముజాఫర్ నగర్, టప్రీ జంక్షన్, రూర్కీ, హరిద్వార్ రైల్వే స్టేషన్లలో ఆగుతుందని తెలిపారు. ఈ స్పెషల్ రైళ్లకు ఏసీ ఫస్ట్ క్లాస్, ఏసీ సెకండ్ టైర్, ఏసీ థర్డు టైర్, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ బోగీలు ఉంటాయని చెప్పారు. ప్రయాణికులు ఈ స్పెషల్ రైళ్లను సద్వినియోగం చేసుకోవాలని రైల్వే అధికారులు కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యుత్తమ విద్య

విద్యార్థులకు బ్యాగులు, కంపాస్ బాక్స్‌లను అందజేస్తున్న ఏంఈవో విజయ్‌కుమార్

ఆత్మకూరు, జూన్ 24 : ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్య లభిస్తున్నదని ఏంఈవో విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (గొల్లవాడ)లో విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, కంపాస్ బాక్స్‌లు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా అమెరికాలో స్థిరపడిన శ్రీ కాసుల మురళీకృష్ణ పాఠశాల విద్యార్థులకు రూ.10వేల విలువైన స్కూల్ బ్యాగులు, కంపాస్ బాక్స్‌లు పంపించారు. కార్యక్రమంలో ఆత్మకూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెండెం రాజు, ఉపాధ్యాయులు పుష్పలత, నరసింహస్వామి, వసంత, కవిత, సీఆర్పీ రాజేందర్ పాల్గొన్నారు.

ఉప్పల్‌లో కరెంటు మోటరు చోరీ

కమలాపూర్, జూన్ 24 : మండలంలోని ఉప్పల్ గ్రామంలో వ్యవసాయ కరెంటు మోటరు చోరీ అయినట్లు బాధితుడు మంగళవారం తెలిపాడు. రైతు బండారి శ్రీనివాస్ కమలాపూర్ చెరువు పెద్దతూము కాల్వకు మోటరు పెట్టుకుని వరినారు మడి సాగు చేశాడు. గుర్తుతెలియని వ్యక్తులు కరెంటు తీగ, పైపులు కట్ చేసి మోటరు ఎత్తుకెళ్లినట్లు చెప్పాడు. దీంతో రూ.30వేల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశాడు.

అంబేద్కర్ సెంటర్‌లో వామపక్షాల నిరసన

నయీంనగర్, జూన్ 24 : ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఎండగట్టాలని మంగళవారం అంబేద్కర్ సెంటర్‌లో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పశ్చిమాసియా దేశాల మధ్య ఐక్యత లేకపోవడంతో అమెరికా ఆయా దేశాల్లో కుట్రలు చేస్తూ వేల మంది ప్రజలను చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు భిక్షపతి, శివాజీ, ప్రభాకర్, హంస, దయాకర్, జ్యోతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆత్మకూరు సొసైటీలో అందుబాటులో యూరియా

ఆత్మకూరు, జూన్ 24 : ఆత్మకూరు ప్రాథమిక సహకార సంఘంలో యూరియా అందుబాటులో ఉందని సీఈవో పోరెడ్డి ఓం ప్రకాశ్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘంలోని రైతులందరూ ఆధార్‌కార్డు, పట్టాపాస్ బుక్ జిరాక్స్‌లతో సొసైటీకి వచ్చి యూరియా తీసుకెళ్లాలన్నారు.

గడువు ముగిసిన ఎరువులు, పురుగు మందుల సీజ్

స్వాధీనం చేసుకొన్న ఎరువులు, పురుగు మందులను చూపుతున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

ఐనవోలు, జూన్ 24 : గడువు ముగిసిన ఎరువులు, పురుగుల మందులను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. మంగళవారం మండలంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఏసీపీ మధుసూదన్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో, అనంతరం వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన తనిఖీల్లో న్యూ బిస్మిల్లా ఆగ్రో ఏజెన్సీ ఫర్జిలైజర్స్, పెస్టిసైడ్స్ షాప్‌లో రూ.1,78,925 విలువైన గడువు ముగిసిన పురుగు ముందులు, ఎరువులను గుర్తించి సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఎండీ అజీమ్‌తో పాటు స్వాధీనం చేసుకున్న ఎరువులు, పురుగు మందులను తమకు అప్పగించినట్లు జఫర్‌గడ్ ఎస్సై రాంచరణ్ తెలిపారు. టాస్క్‌ఫోర్స్ సీఐ పవన్‌కుమార్, ఎస్సై వంశీకృష్ణ ఉన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

కాజీపేట, జూన్ 24 : దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని కార్మికవర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. కాజీపేటలో మండల కన్వీనర్ కారు ఉపేందర్ అధ్యక్షతన పలు కార్మిక సంఘాల నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నదన్నారు. ఎలాంటి చట్టాలు, హక్కులు లేకుండా చేసి కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నదన్నారు. కార్యక్రమంలో నాయకులు సాంబయ్య, గడ్డం అశోక్, యాకూబీ, శ్వేత, శ్రీవాణి, స్వప్న పాల్గొన్నారు.

ఎన్‌పీడీసీఎల్‌లో డైరెక్టర్ల నియామకం

వరంగల్, జూన్ 24 : నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (టీజీ ఎన్‌పీడీసీఎల్)లో డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. వంటేరు తిరుపతి రెడ్డి (ఫైనాన్స్), టీ మధుసూదన్‌రావు (ఆపరేషన్స్), వంగూర